అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

4



ప్రజల ప్రాణాలపై పట్టింపు చేయరా?

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -32 మంగళవారం 1 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం -సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ**

**హైదరాబాద్,మార్చి31(జర్నలిస్ట్ వార్త):**ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. మిగతాది 2లో...



## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి

- ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ
- ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన
- సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన
- పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు



**మార్చి31(జర్నలిస్ట్ వార్త):**
కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను"మిగతాది 2లో...

## హెచ్‌సీయూ కు సంబంధం లేదు

అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



2లో.



## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

2లో.



2లో.

## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ
- సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు
- ప్రస్తుతం పీఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా విధులు

## జర్నలిస్ట్ వార్త కథనానికి కదిలిన అధికారులు



3లో.

- సూచిక బోర్డు సమీపంలో చెట్ల పొదల తొలగింపు
- పత్రిక కృషిని అభినందిస్తున్న స్థానికులు,

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

**కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం**
**- విద్యార్థుల పోరాటం అభినందనీయం -కేటీఆర్**

హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు.మిగతాది 2లో...





2లో

## మయన్మార్ కు భారత్ మరింత సాయం

- భారీ భూకంపాలతో అతలాకుతలం
- మరోసారి సాయం పంపిన భారత్
- 30 టన్నుల విపత్తు సాయం నౌకల్లో తరలింపు
- ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్



## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

**కాకినాడ పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్**

కాకినాడ, **మార్చి31(జర్నలిస్ట్ వార్త):**
కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ పక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.. గత ప్రభుత్వాలు ఇటు-వంటి ప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు ..

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం -సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్, మార్చి31(జర్నలిస్ట్ వార్త):, ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ-డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

## 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన - అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మార్చి31(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

## కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం - విద్యార్థుల పోరాటం అభినందనీయం -కేటీఆర్



హైదరాబాద్,మార్చి31(జర్నలిస్ట్ వార్త):హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్మార్చి31(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# హెచ్‌సీయూ కు సంబంధం లేదు

## అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి

## తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి31(జర్నలిస్ట్ వార్త): హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు- సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

## ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

హైదరాబాద్,మార్చి31(జర్నలిస్ట్ వార్త): కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.



# ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దుచేయండి

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

# ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

మార్చి31(జర్నలిస్ట్ వార్త):
ప్రధాని నరేంద్ర మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి నిధి తివారీని నియమిస్తూ సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన నిధి తివారీ ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మార్చి 29న వెలువడిన ఉత్తర్వుల ప్రకారం, కో-టెర్మినస్ ప్రాతిపదికన ప్రైవేట్ కార్యదర్శిగా తివారీ నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.

# మయన్మార్ కు భారత్ మరింతసాయం

మార్చి31(జర్నలిస్ట్ వార్త):భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు అంతర్జాతీయ సహాయం అందించడంలో భారత్ ముందువరుసలో ఉంది. బాధిత దేశానికి యుద్ధ ప్రాతిపదికన సహాయ సామాగ్రి అందజేసేందుకు 'ఆపరేషన్ బ్రహ్మ' పేరిట భారత్ హుటాహుటిన రంగంలోకి దిగింది.
శుక్రవారం మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించగా, శనివారం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు భారీ సహాయాన్ని పంపించడం జరిగింది. ఆదివారం కూడా 30 టన్నుల విపత్తు సహాయాన్ని తరలించారు. వివిధ రకాల ఆహార వస్తువులతో పాటు వైద్య సామాగ్రిని యాంగోన్‌కు పంపించారు.భారత నావికాదళ నౌకలు ఐఎన్ఎస్ కర్మ్యాక్, ఎల్ సీ యూ 52 లలో 30 టన్నుల సాయాన్ని పంపినట్లు విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాధిత దేశానికి సహాయం అందించే ఈ కార్యక్రమానికి 'ఆపరేషన్ బ్రహ్మ'గా నామకరణం చేశారు. ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మయన్మార్, థాయ్ లాండ్‌లో శు

# జర్నలిస్ట్ వార్త కథనానికి కదిలిన అధికారులు

**- సూచిక బోర్డు సమీపంలో చెట్ల పొదల తొలగింపు**

**- పత్రిక కృషిని అభినందిస్తున్న స్థానికులు, ప్రయాణికులు**






చెట్ల పొదలు తొలగించిన సూచిక బోర్డు

**పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ శివారులోని సూచిక బోర్డును చెట్ల పొదలు అలుముకున్నాయి. ఎటువైపు ప్రయాణించాలో తెలియని నిస్సహాయ స్థితిలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయమై 'జర్నలిస్ట్ వార్త' దినపత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ప్రచురితం చేసిన ప్రత్యేక కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో గ్రామ శివారులోని సూచిక బోర్డును అలుముకున్న చెట్లపొదలను తొలగించారు. ప్రస్తుతం గ్రామ సూచిక బోర్డు స్పష్టంగా కనిపిస్తోంది. ఇంతకు మునుపు ఆ ప్రాంతానికి చేరుకున్న వాహనదారులు ఇతరుల సహాయం కోసం ఆ సమీపంలో వేచి చూసేవారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన రహదారి కావడం వల్ల ఎక్కువ శాతం ప్రయాణికులు కనిపించేవాడు కాదు. ఈ క్రమంలో వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే రైతులను అడిగి తెలుసుకుని ప్రయాణించేవారు. ఒకవేళ అదృష్టవశాత్తు ఏదైనా వాహనదారులు అటువైపుగా వస్తే, వారిని ఆపి వెళ్లే మార్గానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని వెళ్లేవారు. ఇలాంటి పరిస్థితి గత కొంతకాలంగా కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో వాహనదారుల కష్టాలపై ప్రత్యేక కథనం ప్రచురితం చేసి సూచిక బోర్లు ప్రయాణికులకు కనిపించేలా, ప్రయాణం సులువుగా మారేందుకు కృషిచేసిన జర్నలిస్ట్ వార్త దినపత్రిక కృషి చేసినందుకు స్థానికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎంతసేపు అధికారిక కార్యక్రమాలు, రాజకీయ నాయకుల సమావేశాలు, ఇతరత్రా వార్తల కు మాత్రమే అవకాశం ఇచ్చే వార్తలు మాత్రమే ప్రచురితం చేస్తారు. అలాంటి అనేక కార్యక్రమాలను ప్రచురితం చేస్తూ, ప్రజల కష్ట నష్టాలను గుర్తించి ప్రత్యేక కథనాలను ప్రచురితం చేయడం, ప్రజల సమస్యల పట్ల స్పందించడం, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా పనిచేస్తే మేలైన వార్తలు రాస్తున్న పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు పట్టుదలను అభినందిస్తున్నారు. గతంలో ఇదే పర్వతగిరి మండలానికి చెందిన మారుమూల గ్రామాలు, తండాలకు రాకపోకల మధ్య అంతరాయం కలుగుతుందని, రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రచురించిన వార్త కథనానికి రోడ్డు నిర్మాణ పనులు అమలు కావడంతో తండావాసులు కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచిన సంఘటనలు ఉన్నాయి. ఇలా అనునిత్యం ప్రజల ఇబ్బందుల పట్ల స్పందించే తత్వం కలిగి ప్రచురితం చేస్తున్న ప్రత్యేక కథనాలతో ప్రజల్లో ఆదరాభిమానాలను పొందుతూ జర్నలిస్ట్ వార్త దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ మరింత ప్రజల్లోకి చేరువ కావాలని అభిమాన వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

## కనిపించని గ్రామ సూచిక బోర్డులు

**- పొదలతో కప్పేస్తున్నా పట్టించుకోని అధికారులు**



పర్వతగిరి/మార్చి27(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఆయా గ్రామాలను సూచించే గ్రామ సూచిక బోర్డులను అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్డులకు చెట్లపొదలతో పూర్తిగా అల్లుకపోయి కనిపించకుండా పోతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆయా గ్రామాల గుండా వెళ్లే కొత్త వారికి గ్రామ సూచిక బోర్డులు కనిపించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇతరత్రా ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నారం షరీఫ్ గ్రామానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తుంటారు. ఈ క్రమంలో పర్వతగిరి గుండా కల్లెడ మీదుగా అన్నారం షరీఫ్ గ్రామానికి బైపాస్ రోడ్డులో వెళుతుంటారు. ఈ రోడ్డు గుండా వెళ్లే చోట పలు జంక్షన్లు వస్తాయి. ఈ క్రమంలో కల్లెడ గ్రామానికి దారి చూపించే సూచిక బోర్డు మొత్తం చెట్ల పొదలు అలుముకుని కనిపించకుండా పోయింది. చెట్ల పొదలు పూర్తిగా ఎండిపోయినప్పటికీ రోడ్లు, భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చెట్ల పొదలను తొలగించి గ్రామ సూచిక బోర్డులు కనిపించేలా ఏర్పాటు చేయాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

సూచిక బోర్డు కనిపించడం లేదని ప్రత్యేక కథనం

## మద్దిశెట్టిని అభినందించిన సూర్యాఘర్ యోజన పథకం టీం



**కొత్తగూడెం/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సరోజనాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ కోఆర్డినేటర్ గా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి సూర్యాఘర్ యువజన పథకం టీం సభ్యులు ఎస్ సుజాత, ఆదినారాయణ, గోపిరాజు, రాజా తదితరులు ఈఓజు మద్దిశెట్టిని పుష్పగుచ్ఛంతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోర్ మోటార్ ప్రారంభించిన యువనేత తుమ్మల యుగంధర్



**ఖమ్మం/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** సారథి నగర్ రామాలయంలో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ చేత బోర్ మోటార్ ప్రారంభం చేయించారు అల్లే సాయికిరణ్ ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం సారథి నగర్ లో ప్రసిద్ధ దేవాలయం రామాలయం నకు వచ్చు భక్తుల సౌకర్యార్థం కమిటీ వారి కోరిక మేరకు 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు అల్లే సాయికిరణ్ దేవాలయంలో బోర్, మోటారు వాటికి సంబంధించిన అన్ని పరికరాలు అమర్చుటకు తన సొంత నిధులను వెచ్చించారు. ఈ కార్యాన్ని సోమవారం యువ నాయకులు తమ్మల యుగంధర్ చేత కొబ్బరికాయ కొట్టించి ప్రారంభోత్సవంచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న సాయికిరణ్ ను అభినందించారు. 48 వ డివిజన్ లో ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నా అంటూ అందరికీ ఆపన్న హస్తం అందిస్తున్న సాయి కిరణ్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు

- రెండవ రోజు చామంతి పూలతో లక్ష పుష్పార్చన
- ఆదివారం వరకు వైభవోపేతంగా కార్యక్రమాలు
- భక్తులు అమ్మవారి కృపకు పాత్రులు కావాలి
- కార్యనిర్వాహణ అధికారి కే. శేషుభారతి







వరంగల్/మార్చి31(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరంలోని భద్రకాళీ శ్రీ విశ్వావసు నామసంవత్సర యుగాది (ఉగాది) నుండి శ్రీ భద్రకాళీ వసంత నవరాత్ర మహోత్సవములు దివి: 30-03-2025 ఆదివారం నుండి 06-04-2025 ఆదివారం వరకు అత్యంత వైభవోపేతముగా నిర్వహింపబడుతున్నాయని సోమవారం ఈఓ శేషుభారతి తెలిపారు. వసంత నవరాత్ర మహోత్సవములు రెండవ రోజుకు చేరుకున్నాయని అన్నారు. రెండవ రోజు కార్యక్రమములో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహణ అనంతరం అమ్మవారికి లక్ష తెలుపు చామంతికా (చామంతి) పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమం భద్రకాళి శేషు ఆద్వర్యంలో ముఖ్య అర్చకులు పార్నంది నర్సింహమూర్తి, వెంకట నాగరాజ శర్మలు వేద విద్యార్థులు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో వచ్చి అమ్మవారి దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈఓ కోరారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. దుర్గాప్రసాద్, డి.ఈ.ఈ సి.హెచ్. రమేష్ బాబు, ఏ.ఈ వీరచందర్ తదితరులు దర్శించుకున్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త) రంజాన్ పండగ వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఎండీ. రహమాత్ పాషా ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సేమ్యా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేమ్యా పంపిణీ కార్యక్రమానికి వచ్చిన స్థానికులకు సేమ్యాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, రంగు జనార్దన్ గౌడ్, నరెడ్ల సంతోష్, కొమ్ము రమేష్, రావుల రాజు, వంగా సాయికృష్ణ, నూనె మణి కుమార్ పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి, మార్చి 31( జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ నెలరోజుల పాటు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్ష చేపట్టి అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, రాయపురం రమేష్, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి సదానందం, రంగు కుమార్, అర్శం కుమార్, బిఆర్ఎస్ యూత్ నాయకులు బోట్ల శ్రీకాంత్, పూల్లురి రజినీకాంత్, చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగల్లు గ్రామంలో ఘనంగా సత్తెమ్మ జాతర

**- పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**







పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామంలో సోమవారం సత్తెమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యమ్మ జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేను కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్యమ్మ జాతరలో భాగంగా డప్పు చప్పుళ్లతో కోలాటాల నడుమ కాంగ్రెస్ పార్టీ తరపున ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, మహిళా నాయకురాలు తొర్రి పద్మ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి ఎర్రబెల్లి 50 వేల రూపాయల విరాళం



పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామం రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 50 వేల రూపాయల విరాళం అందించారు. విగ్రహాల ప్రతిష్ట తేది. 02.04.2025 నుంచి 04.04.2025 ప్రారంభం కొరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులను ఆలయ నిర్మాణం కమిటీ, మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్ దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తూ ఎర్రబెల్లి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య, కరిమిళ్ల దేవేందర్ రావు, జుట్టుకొండ రమేష్ జుట్టుకొండ రాజు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ చిన్న నర్సయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, దాడి వినయ్, పొడిశెట్టి దేవేందర్, జుట్టుకొండ నాగయ్య, పంతంగి శంకర్,పోకల రాకేష్ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**



వర్ధన్నపేట/మార్చి31(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మికచింతనల కలయికే రంజాన్ మాసమని అన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్రమైన రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎండీ అక్బర్, మండల మాజీ కో ఆప్షన్ నంబర్ సయ్యద్ సోపి, మజీద్ సదర్ సయ్యద్ షబ్బీర్, కుల పెద్దలు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అంకుస్, మహమ్మద్ చాంద్, మహమ్మద్ జహింగిర్, మహమ్మద్ ఆంకుస్, మహమ్మద్ గుంషా, మహమ్మద్ కరీం, మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషితో గ్రూప్-1 సాధించిన కుడికాల భవ్య

**- మల్టీ జోన్ పరిధిలో 3వ, ర్యాంక్**

**- మొదటి ప్రయత్నంలోనే విజయం**

**- భవ్యకు స్థానికుల అభినందనల వెల్లువ**



పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): ఎటువంటి ప్రత్యేక శిక్షణను పొందకుండానే మొదటి ప్రయత్నం లోనే పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామానికి చెందిన కుడికాల భవ్య తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో 9వ స్థానంలో నిలవడం పట్ల సోమవారం స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు. మల్టీజోన్ పరిధిలో 3వ ర్యాంక్ లో నిలిచి, 900 మార్కులకు 521 మార్కులు సాధించారు. సెల్ఫ్ ప్రిపరేషన్ తో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించి, చింత నెక్కొండ ప్రతిష్టను పెంచారని స్థానికులు అభినందించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింత నెక్కొండకు చెందిన రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కుడికాల వెంకటేష్- ఛాయాదేవి దంపతుల ముద్దుల తనయతో కలిసి వరంగల్ నగరంలోని ఏకశిలనగర్ లో నివాసముంటున్నారు. మొదటి నుండి కుమారి భవ్య చదువుల్లో అన్ని తరగతుల్లోనూ మొదటిస్థానంలో నిలుస్తూ చదువుల తల్లి సరస్వతిగా గుర్తింపు పొందారు. ఒకటి నుండి 6వ తరగతి వరకు నయీమ్ నగర్ లోని తేజస్వి స్కూల్, 7 నుండి 10వ తరగతి వరకు షైన్ హై స్కూల్, ఇంటర్మీడియట్ హైదరాబాద్ మాదాపూర్ లోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ కాలేజీలో అభ్యసించారు. ఇక బీటెక్ సివిల్ దేశంలోనే పేరెన్నిక గల తమిళనాడు రాష్ట్రంలోని తిరుచూరపల్లిలోని నీట్ లో పూర్తి చేశారు. తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 ఫలితాలను బట్టి డిప్యూటీ కలెక్టర్ గా నియమితులు కానున్నారు. కుడికాల భవ్య తల్లి చాయాదేవి సైతం వరంగల్ మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్-1 సూపర్ వైజర్ గా చేస్తున్నారు. భవ్యకు అక్క ఉండగా అమెరికాలోనే తన భర్తతో పాటు సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. కాగా టెక్నాలజీని వినియోగించుకొని సెల్ఫ్ ప్రిపరేషన్ తో ర్యాంకులు సాధించవచ్చునని కుడికాల భవ్య నిరూపించారు.

# వ్యాపారస్తులు బిజినెస్ పెంచుకోవడానికేనా?

## - వదిన మరదళ్ళు గాజులు వేసుకోవాల్సిందేనా?

**- పాటించకపోతే కీడు వర్తిస్తుందా? - ప్రచారం అవుతున్న అనేక అనుమానాలు**



**పర్వతగిరి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** వదిన మరదళ్ళు, అమ్మమ్మ మనవరాలు వరుస ఉన్నవాళ్లు గాజులు పెట్టించుకోవాలని సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంటుంది. ఈ సాంప్రదాయంలో భాగంగా ప్రజలకు ఓ ఆఫర్ వర్తిస్తుంది. చీరలు ఇచ్చి పుచ్చుకోవడం, గాజులు పెట్టించుకోవడంలో ఎవరికైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే, తక్షణమే పాటించాల్సిన పనిలేదు అందుకు ఉగాది నుంచి శ్రీరామనవమి వేడుకల వరకు సమయం ఉందని ప్రచారమైతే కొనసాగుతోంది. ఇందులో మరో ట్విస్ట్ ఏంటంటే ఏ రంగు గాజులు వేసుకోవాలి, ఏ రంగు బట్టలు మార్చుకోరాదు ఇలాంటివి పాటించాల్సిన అవసరం ఉందని ఇలాంటి ప్రచారమూ జరుగుతోంది. ప్రతి ఏటా ఇలాంటివి కొత్త కొత్త సంప్రదాయాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఒక్కో ఏడాది ఒక్కో రకమైన ప్రచారం జరుగుతూనే ఉంది. ఇలాంటి ప్రచారం జరిగినప్పుడు బట్టల దుకాణాలు, గాజుల దుకాణాలు, స్వీట్ షాపులు, కిరాణం షాపులు జన సందడితో కిక్కిరిస్తున్నాయి. ఇలాంటి సంప్రదాయాల కారణంగా వ్యాపారస్తుల బిజినెస్ తారస్థాయికి చేరుతుంది. తల్లి ఏడుస్తుండగా గమనించిన బిడ్డ ఏడ్చింది అన్న చందంగా ఒకరిని చూసి మరొకరు పట్టింపుల కారణంగా చేతిలో డబ్బులు ఉన్న వారు తక్షణమే సాంప్రదాయాలను పాటిస్తున్నారు. ఇంకా కొంతమంది చేతిలో చిల్లిగవ్వలేక పండగపూట ఎవరినైనా నోరు విడిచి అప్పులు అడిగి ఈ సాంప్రదాయాలను పాటించాల్సిన పరిస్థితి నెలకొంది. అసలు ఇందులో ఉన్న మతులబ్ ఏంటి? ఇది కేవలం వ్యాపారస్తులు వారి బిజినెస్ పెంచుకోవడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమేనా? లేక ఇలాంటి సాంప్రదాయాలు పాటించకపోతే నిజంగా కీడు వర్తిస్తుందా? అన్న సందేహాలు పర్వతగిరి మండల పరిధిలో ప్రచారంగా మారాయి.

# ప్రజల ప్రాణాలపై పట్టింపు చేయరా?

- వరంగల్ జిల్లాలో అనేక ఆహార వ్యాపారాలు
- ఎక్కడ నాణ్యత ప్రమాణాలతో పని లేదు
- రుచికరమైన వంటలతో ప్రజలను ఆకర్షిస్తున్నారు
- అనారోగ్యంతో అనేకులు హాస్పిటల్స్ ఆశ్రయిస్తున్నారు
- సంబంధిత అధికారులేమో చోద్యం చూస్తున్నారు









**వరంగల్/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో ఆహార పదార్థాల తయారీ వ్యాపారాలు అనేకంగా ఏర్పడ్డాయి. ఒక్క మాటలో చెప్పాలంటే వ్యవస్థలో ఆహార పదార్థాల తయారీ వ్యాపారాల్లో లాభాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. అందువల్లే ఒక ప్రాంతానికి దాదాపు 100కు మించి పైగా టిఫిన్ సెంటర్లు, భోజన వసతి హెటల్లు, బిర్యానీ సెంటర్లు ఇలా అనేక రకాలుగా ఆహార పదార్థాలను విక్రయ కేంద్రాలు వెలువడ్డాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, ప్రజల ప్రాణాలతో పని లేకుండా వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. రుచికరమైన వంటకాలు తయారు చేస్తూ ప్రజల్ని ఆకర్షించే విధంగా అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యాన్ని నాశనం చేసేటువంటి వివిధ వంట పదార్థాలను భోజనం తయారీలో ఉపయోగిస్తున్నారని అనుమానాలున్నాయి. అందువల్లే ఆహార పదార్థాలు రుచికరంగా ఉంటాయని తెలుస్తుంది. దాదాపు 100లో 60 శాతం మంది విధినిర్వహణలో పడి ఆ క్షణం ఆకలి తీర్చుకోవడానికి హెటల్స్ సంప్రదించడం, అనారోగ్యానికి గురై హాస్పిటల్స్ ఆశ్రయించడం నిరంతర ప్రక్రియగా సాగుతుంది. వరంగల్ నగరంలో ప్రస్తుతం వేలాది టిఫిన్ సెంటర్లో హెటల్లో కొనసాగుతున్నాయి. అలాంటప్పుడు ప్రజారక్షణ కోసం బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు తమ విధులకు న్యాయం చేసేలా ప్రవర్తించడమే లేదు. ప్రజాధనాన్ని వేతనం రూపంలో వేసుకుంటున్న అధికారులు కనీసం ప్రజల ప్రాణాలపై పట్టిం పైన చేయరా? అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

**ఎంతో ప్రోత్సాహం ఉంటేనే సాధ్యమవుతుంది?**

వరంగల్ పట్టణ కేంద్రంలోని ఆహార పదార్థాల తయారీకి చెందిన వారిపై ఎలాంటి దాడులు నిర్వహించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. డివిజన్ల వారిగా ప్రజా ప్రతినిధులు, అధికారుల ప్రోత్సాహం పుష్టీకరంగా ఉండటం వల్లే ఎవరి ఇష్టానికి వారు నాణ్యతలేని ఆహార పదార్థాలను తయారు చేయడం, విక్రయించడం రోజురోజుకు మరింతగా పెరిగిపోతుంది. నాణ్యత ప్రమాణాలు లేని తయారీ, విక్రయాలు చేస్తుంటే ప్రతి ఒక్కరు చూసి చూడనట్లు వ్యవహరించడం అలవాటుగా మారిపోయింది.

**ఒక్క అధికారి జిల్లాలో ఎక్కడని తిరుగుతారు?**

గతంలో హనుమకొండ వరంగల్ జంట నగరాలకు సంబంధించి ఫుడ్ సేఫ్టీ అధికారి ఒక్కరే పని చేసేవారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లాకు చెందిన ఫుడ్ సేఫ్టీ అధికారులుగా నూతనంగా నియమించబడిన వారు బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో జంట నగరాలకు బాధ్యతగా వ్యవహరించిన అధికారి ప్రస్తుతం వరంగల్ ఫుడ్ సేఫ్టీ అధికారిగా పనిచేస్తున్నారు. వరంగల్ జిల్లా పరిధిలో నాణ్యతలేని ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై అధికారి ఒక్కరు మాత్రమే తిరుగుతున్నారు. అక్కడక్కడ తీసుకున్న శాంపిల్స్ ల్యాబ్ కు పంపించడం, కోర్టుకు అప్పగించి, ఫెనాల్టీలు చేయించడం జరుగుతుందని అధికారి కృష్ణమూర్తి చెబుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి సిబ్బంది లేకుండా ఒక్కరే కష్టపడి నాణ్యత ప్రమాణాలు పాటించని హెటల్స్, హాస్టల్స్, స్కూల్స్ పర్యవేక్షించి ప్రభుత్వానికి 54 లక్షల ఆదాయాన్ని సమకూరేలా మెదులు నిర్వర్తించినట్లు వారు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిడబ్ల్యుఎంసీ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారిని కలుపుకుని నగరంలో నాణ్యత ప్రమాణాలు లేకుండా ఆహార పదార్థాలు తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు నిర్వహించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాలి. ప్రజా సంరక్షణ కోసం ఏర్పడిన వివిధ భాగాలలో పని చేస్తున్న అధికార యంత్రంగా ప్రజల కోసం విధులు నిర్వర్తించేలా బాధ్యతలు అలవర్చుకోవాలని వరంగల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**వరంగల్ జిడబ్ల్యుఎంసీ ఏం చేస్తుంది?**

హైదరాబాద్ మహానగరం తర్వాత రెండవ నగరముగా పిలువబడే వరంగల్ నగరంలో ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై వరంగల్ జిడబ్ల్యుఎంసీ పట్టింపు చేయకుండా ఏం చేస్తుందని వరంగల్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం చేయడం తప్పు కాదు, నాణ్యత లేకుండా తయారుచేసి, ప్రజలకు విక్రయించడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితితులు దెబ్బతింటున్నాయి. ఇలా సంపాదన కోసం ఆలోచిస్తూ వ్యాపారస్తులు ప్రజల ప్రాణాలతో జలగాటమాడుతుంటే రక్షించాల్సిన బాధ్యత జిడబ్ల్యుఎంసీ అధికారులకు లేదా? లేక రాజకీయ నాయకుల ఒత్తిడిల వల్ల పట్టింపు చేయలేకపోతున్నారా? ఏమిటన్న సంగతి ప్రశ్నార్థకమైంది.

## రంజాన్ సందర్భంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు





**సత్తుపల్లి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్.ప్రేమ,సోదరభావం, శాంతికి చిహ్నం మే రంజాన్ పర్వదినం అన్నారు. 30రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారని తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలు తో జీవించాలని ఆకాంక్షించారు. పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు ముస్లిం సోదరులకు రంజాన్ శభాకాంక్షలు తెలియజేశారు.

## మన్ కి బాత్”కార్యక్రమాన్ని వీక్షించిన సత్తుపల్లి బీజేపీ నేతలు.





**సత్తుపల్లి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు, మన్ కి బాత్ జిల్లా కన్వీనర్ కొవ్వూరి నాగేశ్వరరావు పిలుపుమేరకు సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బానోతు విజయ్ ఆధ్వర్యంలో వివిధ పోలింగ్ బూత్ లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి మన్ కి బాత్ సత్తుపల్లి పట్టణ ప్రముఖ్ జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి పాల్గొన్నారు. ముఖ్యంగా పట్టణ పరిధిలోని 221,217,216,190,184,193, 199, పోలింగ్ బూత్లలో కార్యకర్తలు నాయకులతో కలిసి మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆచంట సుబ్రహ్మణ్యం, మంద శివ యాదవ్, మెరుగు శేషగిరిరావు, మిట్టపల్లి నాగరాజు, కార్తీక్ యాదవ్, తెనాలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పసుమర్తిని పరామర్శించిన డాక్టర్ మట్టా



**కల్లూరు/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావును సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆనమాట్లాడుతూ వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని పసుమర్తిని వారి నివాస గృహంలో పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు ,లక్కినేని కృష్ణ, నోటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్**



వర్ధన్నపేట/మార్చి31(జర్నలిస్ట్ వార్త): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అన్వర్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుతో పాటు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేరుకున్నారు. ఈ సందర్భంగా అన్వర్ భాష కుటుంబ సభ్యులతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐనవోలు మండల మైనారిటీ సోదరులను రవీందర్ రావు శాలువాతో సత్కరించి, పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యం

**-సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**







**భూపాలపల్లి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఏ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను మంత్రి వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ రాములు, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

**-ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్**

**వర్ధన్నపేట/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** క్రంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని అన్నారు 400 ఎకరాల పర్యావణం అడవికి సంబంధించిన ఆనవాళ్లు లేకుండా చేయడానికి జెసిబి లను బుల్డోజర్ లను తీసుకురావటమేటని ప్రశ్నించారు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని గత రెండు




శతాబ్దాలుగా కేంద్రీయ యూనివర్సిటీ భూములకు అనేక కారణాలు చూపిస్తూ ప్రభుత్వము అట్టి భూములను ఆక్రమిస్తుందని తెలిపారు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలం ప్రక్రియను ఆపాలి జెసిబి లు బుల్డోజర్లను పోలీసు బలగాలను వెంటనే వెనుకకు రప్పించి అరెస్టయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల దురుసుగా మాట్లాడడం సరికాదు ఒకవైపు ఫ్రెండ్లీ పోలీసు అంటూనే నిరసన తెలుపకుండా పూర్తిగా పోలీసు రాజ్యముగా మార్చారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు ప్రకటనలు ఒకలాగా చేస్తూ సెంటర్ యూనివర్సిటీ భూమిని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పేందుకు అనునిత్యం పనిచేస్తుంది సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి ప్రభుత్వము వెనుకకు తగ్గేవరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

**-పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం**

**-ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి**

**-వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





హనుమకొండ/మార్చి31(జర్నలిస్ట్ వార్త): రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ది పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

**ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం**

రాయ్‌పూర్, **మార్చి31(జర్నలిస్ట్ వార్త):** సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

# సన్నబియ్యం పంపిణీ పథకం నిరుపేదలకు ఒక వరం

### - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**నర్సంపేట/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** సన్నబియ్యం పంపిణీ పథకం నిరుపేదలకు ఒక వరమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలన కేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు



చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా అర్హులైన నిరుపేద



ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద ,ఆర్డీవో ఉమారాణి,నర్సంపేట తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ సత్య శారద





**నర్సంపేట/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** మైనారిటీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం నర్సంపేటలోని ద్వారకా పేటలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల (బాలికలు) ను సందర్శించారు. ఈ సందర్శనలో పదవతరగతి విద్యార్థుల తో ఇట్రాక్ట్ అయ్యారు.పదవ తరగతి పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించారు.10వ తరగతి అనేది విద్యార్థిలకు బంగారు భవిష్యత్ కి టర్నింగ్ పాయింట్ అని అన్నారు.అనంతరం కిచెన్, స్టార్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్,కిచెన్ ను అస్తవ్యస్తంగా అపరి శుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు.ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు ఉన్నారు.

## గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి

తల్లాడ/మార్చి31(జర్నలిస్ట్ వార్త): తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి సోమవారం శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుంచి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు.



## మైనారిటీల సంక్షేమానికి సిఎం రేవంత్ కృషి

### - నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి పండుగ జరుపుకుంటున్న ముస్లింలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని అన్నారు.ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర%శీ%లో మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు.అనంతరం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నయీమ్, మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ రఫీక్, ఎండి గౌస్ ఖాన్,ఎండీ మహిమూద్, ఉల్లెంగుల యాదగిరి,ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామదూత సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత



రాయపర్తి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వేల్పుగొండ నాగయ్య కు సోమవారం శ్రీరామదూత సేవ సమితి ఆధ్వర్యంలో బియ్యం,నిత్యవసర వస్తువులను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరుక సురేష్,పెంతల రాజు,రాంపల్లి రాజాలు,గుండ్లపల్లి భాస్కర్,గుండ్లపల్లి కుమార్,మహమ్మద్ రఫీ,రాపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి మొక్కుల చెల్లింపు చెల్లింపు





గణపురం/మార్చి31(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని ఎంతో మహిమ గలిగిన గ్రామ దేవత పోచమ్మ తల్లికి గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్గా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ సోమవారం పోచమ్మ తల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ అర్చకులు ముసునూరు నరేష్ పోచమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయిక రంజాన్



**రాయపర్తి/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ నూరు ఆధ్వర్యంలో మసీద్ గడ్డ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు.ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెతాకుల రంగా రెడ్డి,ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎలమంచి శ్రీనివాసరెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ అశ్రఫ్ పాషా,గారె నర్సయ్య, ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్,చందు రాము యాదవ్,చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిర్ర మల్లయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య హనుమకొండ లోని ముత్యం హాస్పిటల్ లో కిడ్నీ స్టోన్ ఆపరేషన్ జరగగా సోమవారం ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగులనర్సయ్య, గబ్బేట బాబు,బిరం వెంకట రెడ్డి,చెవ్వ కాశినాదం,ఐరెడ్డి ఎల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జక్కంపూడి కిషోర్



**తల్లాడ/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం లో జక్కంపూడి కిషోర్ ,రామ్ అప్పారావు, ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసం చివరిరోజు 'ఈద్ ఉల్ ఫితర్' పర్వదినం సందర్భంగా బిల్లుపాడు లోని ఈద్గా వద్ద ప్రార్థనలో పాలు పొదడం సంతోషంగా ఉందన్నారు.నెలరోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావారణాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి వెంట అలీ బాబు, నాగుల మేర, సలీం ముస్కాన్ ,అక్బర్ సాదిహార్ ,గపూర్ ,షేక్ రఫీ,చాంద్ పాషా, నాగులు మేర వానికి సాహెబ్ , ఎస్కే సైదా, సైదా, మత పెద్దలు,తదితరులు ఉన్నారు.

## చిన్నారి శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ ఎస్సై కొండలరావు




**తల్లాడ/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు.అనంతరం సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్, చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి, దారా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## అలరించిన శతక పద్య అవధానం ఆకట్టుకున్న కవిసమ్మేళనం



సత్తుపల్లి/మార్చి31(జర్నలిస్ట్ వార్త): ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి సత్తుపల్లి శ్రీ గాయత్రి శ్రీ లలిత సమేత జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ పోతురాజు ల వేమన శతక అవధానం ఆహుతులను అలరింపజేశాయి ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పివి రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాల నేపథ్యంగా కవులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కవులు,సాహితీవేత్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
మంగళవారం 1 ఏప్రిల్ 2025

# రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగింపు

వరంగల్ జిల్లా/మార్చి31(జర్నలిస్ట్ వార్త):
రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించి నందున జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా వరంగల్ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 11,414 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకు గాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే మున్సిపల్ గార్బేజ్ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల,మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి ఎంపీడీవోల ద్వారా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ ద్వారా ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.






వీడియో కాన్ఫరెన్స్ అనంతరము సంబంధిత అధికారులతో సమీక్షించి ఏప్రిల్ 3న జిల్లా పరిధి డిస్టిక్ లెవెల్ కన్సల్టెన్సీ కమిటీ ద్వారా బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ సదస్సుకు సంబంధిత కుల సంఘాలు మరియు దరఖాస్తుదారులను ఆహ్వానించి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయాలని ఎల్ డి ఎం హవేలీ రాజును ఆదేశించారు. ఈ పథకం అమలుకు జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, ఓబీసీ ,ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి దరఖాస్తుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, ప్రజలకు రాజీవ్ యువ వికాస్ పథకము విధివిధానాలను తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2 నుండు జూన్ 9 వరకు సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని, ఇదివరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘష్టించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండిజిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి,
డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రాం రెడ్డి,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి. బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి

# పవిత్ర రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కుడా చైర్మన్







## - ధర్మారం పెద్దమ్మతల్లి దర్శనం

**వరంగల్/మార్చి31(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గ్రేటర్ వరంగల్ పరిధిలో సోమవారం పర్యటించారు. 16వ, డివిజన్ కీర్తినగర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈద్గాలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు. మత పెద్దలతో పాటు కలిసి దువా, నాతే షరీఫ్, సలాం చదివారు అనంతరం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తి విశ్వాసాలు, ఉపవాస దీక్షలు, జకాత్, ఫిత్రా వంటి దానధర్మాలకు ప్రతీకగా భావించే రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు వింటుంటే ఒక విధమైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాలు, మతాలు అనే తారతమ్యం లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. వారి వెంట డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, మత పెద్దలు, మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**బహదూర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు**

రంజాన్ పర్వదినం సందర్భంగా ఆత్మకూరు గ్రామంలోని ముస్లిం మత పెద్దలు ఎండి. బహదూర్ ఆహ్వానం మేరకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పెద్దమ్మ తల్లి వరంగల్ ప్రజలను చల్లగా చూడాలి**

గ్రేటర్ వరంగల్ 16వ, డివిజన్ ధర్మారంలోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ల్లి ఆశీస్సులు వరంగల్ జిల్లాలోని ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహనపై ఆలయ కమిటీ సభ్యులు వారితో చర్చించారు. వారి వెంట దేవాలయ కార్యనిర్వాహక సభ్యులు, గ్రామస్తులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

## తులం దర లక్షకు చేరుకుంటుందని అంచనా

న్యూఢిల్లీ, **మార్చి31(జర్నలిస్ట్ వార్త):**
బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి-టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు-బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్: ఆ 3 గంటలు ?



అమరావతి,**మార్చి31(జర్నలిస్ట్ వార్త):**
: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణంపై పలు అనుమానాలు.. సందేహాలు వ్యక్తం కావటం తెలిసిందే. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో విజయవాడలో మూడు గంటల పాటు ఉండటం.. ఎక్కడ ఉన్నారన్న విషయంపై స్పష్టత లోపించటం తెలిసిందే. హైదరాబాద్ లో మార్చి 24న బైక్ మీద బయలుదేరిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం వెళ్లారు. అనంతరం ఆయన మరణించటం తెలిసిందే. ఈ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తోడు ఆయన బైక్ దెబ్బ తిని ఉండటం.. కొన్ని గాయాలతో ఉండటం లాంటివి మరిన్ని సందేహాలకు గురయ్యేలా చేశాయి. దీంతో అసలేం జరిగింది? ప్రవీణ్ మరణానికి కారణం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు ఏపీ పోలీసులు. అయితే.. విజయవాడకు చేరుకున్న ప్రవీణ్ కుమార్ దాదాపు మూడు గంటల పాటు ఎక్కడ ఉన్నారు? ఏం చేశారు? రాజమహేంద్రవరం వెళ్లటానికి ముందు జరిగిన పరిణామాల మీదనే ఫోకస్ చేశారు. ఈ క్రమంలో వందలాది సీసీ కెమేరాల్ని జల్లెడ వేశారు. ఈ క్రమంలో పలు కీలక అంశాల్ని పోలీసులు గుర్తించారు. తన టూవీలర్ ను విజయవాడలోని రామవరప్పాడు రింగ్ కు 50 మీటర్ల ముందుగా నేషనల్ హైవేపై ఆపి.. పక్కన కూర్చున్న విషయాన్ని గుర్తించారు. విజయవాడకు సాయంత్రం ఐదు గంటలకే చేరుకున్న ఆయన రాత్రి 8.45 గంటలకు ఎనికేపాడు దాటినట్లుగా సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ క్రమంలో మూడు గంటలు ఎక్కడ? అన్న అంశాన్ని లెక్క తేల్చారు. అంతేకాదు.. విజయవాడలోకి ఎంట్రీ ఇవ్వటానికి ముందే గొల్లపూడి వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైన ఫుటేజ్ ప్రకారం బుల్లెట్ బైక్ పాక్షికంగా దెబ్బ తిన్న విషయాన్ని గుర్తించారు. అంతేకాదు.. 24 సాయంత్రం 4.45 గంటలకు విజయవాడ శివారు గొల్లపూడిలో పెట్రోల్ బంకుకు చేరుకొని.. అక్కడ పెట్రోల్ పోయించుకొని ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించిన విషయాన్ని గుర్తించారు. మహిళా సీఈఓ దావా పెట్రోల్ పోయించుకున్న అనంతరం కనకదుర్గ పై వంతెన.. వారధి మీదుగా బెంజ్ సర్కిల్ చేరుకున్నట్లుగా గుర్తించారు. సాయంత్రం 5.20 గంటల వేళలో రామవరప్పాడు రింగ్ కు కొద్ది దూరంలో బైక్ ఆపి కూర్చున్న ఆయనకు.. స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తాగునీరు ఇచ్చి.. పక్కనున్న పార్కులో కూర్చోబెట్టారు. తాను హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళుతున్నానని ఎస్ఐకు ప్రవీణ్ చెప్పారు. అయితే.. బైక్ హెడ్ లైట్ దెబ్బ తిని ఉండటంతో అప్పటికే బైక్ ఎక్కడో ప్రమాదానికి గురైనట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఫోటోను తీసుకున్నారు. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు అక్కడి పార్కులోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఎస్ఐ టీ తెప్పించి ఇచ్చారు. ఆ తర్వాత తన బైక్ మీద రామవరప్పాడు రింగ్ మీదుగా వెళ్లిపోయినట్లు గుర్తించారు. తాజాగా సేకరించిన సమాచారంతో విజయవాడలో మూడు గంటలు ఏం చేశారన్న మిస్టరీ వీడిపోయినట్లుగా చెప్పాలి.

# జూన్‌లో పంచాయతీ ఎన్నికలు?

**హైదరాబాద్:మార్చి31(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జూన్ లేదా జులైలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లు లు ఆమోదం పొందాయి. ఈ నేపథ్యంలో రెండు నెలల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేం ద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వ భావిస్తోం ది. బిసి రిజర్వేషన్లపై కేంద్రం సానుకూలంగా స్పందించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చిన ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పంచాయతీల పాలకమండళ్ల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. దీని ఫలితంగా పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం ముగియ గా.. అప్పటినుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. 'పంచాయతీల్లో పాలకమండళ్లు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని మార్గదర్శకాలు చెబుతున్నాయి. దీంతో ఏడాదిగా కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. ఈ నిధులను కోల్పోవాల్సి వస్తుందన్న కారణంతోనే రాష్ట్ర ప్రభుత్వం మార్చి 10వతేదీ నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించింది. కానీ, రాష్ట్రంలో మారిన రాజకీయ, సామాజిక పరిస్థితులతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. అయితే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందిన నేపథ్యంలో పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేయనున్నది. ఏప్రిల్, మే నెలల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిసింది. బిసి రిజర్వేషన్లపై అంశంపై కేంద్రం నుంచి సానుకూలంగా స్పందన వస్తే బిల్లు ఆమోదం పొందే వరకు వేచిచూడాలని, లేనిపక్షంలో జూన్ లేదా జులై నెలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చిన ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేలా సిద్ధమైన అధికార యంత్రాంగంరాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడైనా నిర్వహించేలా అధికార యంత్రాంగం ఇప్పటికే సిద్ధమై ఉన్నది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు కూడా పూర్తి చేశారు. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండేలా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఒకపక్క అధికార యంత్రాంగం స్థానిక సమరానికి సన్నద్ధమవుతుండగా, మరోవైపు పార్టీలు సైతం వ్యూహాలను పదునుపెడుతున్నాయి. రాబోయే పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ఆయా పార్టీల వ్యవహారాలలో ఇప్పటివరకు కొనసాగుతున్న విధానాలను సమీక్షించుకుని అవసరమైన అంశాలలో కొన్ని మార్పులు చేయనున్నట్లు తెలిసింది.

# విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ పాన్ ఇండియా సినిమా



హిట్లు, ఫట్లతో సంబంధం లేకుండా దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాలను అభిమానించే సినీ ప్రియులు ఎంతో మంది ఉన్నారు. ఆయన సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి విడుదలయ్యేంత వరకు అభిమానులు ఎదురు చూస్తుంటారు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు ఫ్లాప్ అయిన తర్వాత ఆయన సినిమాల గురించి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఇప్పుడు ఆయన ఫ్యాన్స్ లో జోష్ నింపే అప్డేడ్ వచ్చింది. తమిళ స్టార్ విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్నాయి. ఆ వార్తలు నిజమయ్యాయి. దీనికి సంబంధించిన అఫీషియల్ అప్డేడ్ ఇప్పుడు వచ్చింది. విజయ్ సేతుపతితో సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రొడక్షన్ హౌస్ 'పూరి కనెక్ట్స్' ప్రకటించింది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## నవ్వులు పూయిస్తున్న యాంకర్ ప్రదీప్ మాచిరాజు
# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్




యాంకర్ ప్రదీప్ మాచిరాజు '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో హీరోగా మారిన విషయం తెలిసిందే. ఈ మూవీ పర్వాలేదనిపించగా... ఇప్పుడు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే రెండో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా మేకర్స్ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది.ట్రైలర్ చూస్తుంటే ఓ సివిల్ ఇంజనీర్ ఒక పల్లెటూరికి ఓ ప్రాజెక్టు పని మీద వెళతాడు. అక్కడ తాపీ పని వాళ్లతో, ఆ ఊరి వాళ్లతో ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు అనేది చూపించారు. అలాగే ఆ ఊర్లో ఒకే ఒక్క అమ్మాయి ఉండటం, ఆ అమ్మాయితో హీరోకి లవ్, పెళ్లి వంటి ఆసక్తికర కథనంతో సినిమా ఉండబోతుందని తెలుస్తుంది.జబర్దస్త్ కామెడీ షోతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్స్ నితిన్, భరత్‌ల దర్శకత్వంలో, మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కింది. ప్రదీప్ సరసన దీపికా పిల్లి హీరోయిన్‌గా నటించారు. రధన్ సంగీతం అందించారు.

# పద్మభూషణ్ సరైన సమయంలో వచ్చిందనుకుంటున్నా



సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఈ పురస్కారంపై బాలకృష్ణ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదిత్య 369 చిత్రం ఏప్రిల్ 4న పునః విడుదల కానున్న సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. చిత్ర పరిశ్రమలో నటుడిగా, రాజకీయాల్లో శాసనసభ్యుడిగా, ఓటీటీ వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్న బాలకృష్ణ అనేక విషయాలను ఈ సందర్భంగా వివరించారు. పద్మభూషణ్ పురస్కారం ఆలస్యంగా వచ్చిందని చాలామంది అంటున్నారని, కానీ సరైన సమయానికే వచ్చిందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నానని ఆయన అన్నారు. ఆదిత్య 369 లాంటి సినిమాను రూపొందించాలని చాలామంది ప్రయత్నించారని, కొన్ని ప్రారంభించకుండానే ఆగిపోయాయని తెలిపారు. మరికొన్ని ఈ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయాయని చెప్పారు. తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటారని, అందుకే ఆదిత్య 369 లాంటి చిత్రాన్ని అందించగలిగామని పేర్కొన్నారు.

# దేవాలయాలకు వెళ్లినప్పుడు సంప్రదాయ దుస్తులు ధరించాలి



దేశ వ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆలయాల్లో సంప్రదాయ వస్త్రధారణ ఆవశ్యకతపై సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫ్యాషన్ పై ఎంతో దృష్టి పెట్టే రకుల్... ఆధ్యాత్మిక ప్రదేశాలలో ఉన్నప్పుడు సరైన వస్త్రాలను ధరించాలని చెప్పింది. ల్యాక్మే ఫ్యాషన్ వీక్ లో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. పబ్లిక్ ఫిగర్ గా మనం ఏది చేసినా బాధ్యతాయుతంగా చేయాలనేది తన అభిప్రాయమని రకుల్ తెలిపింది. ఫ్యాషన్ విషయానికి వస్తే సందర్భాన్ని బట్టి మన డ్రెస్సింగ్ ఉండాలని చెప్పింది. దేవాలయానికి వెళితే దానికి తగ్గట్టుగా సాంప్రదాయ వస్త్రధారణ ఉండాలని తెలిపింది. జిమ్ కు వెళ్లినప్పుడు వర్కౌట్లకు వీలుగా డ్రెస్సింగ్ వేసుకోవాలని, డిన్నర్ కు వెళ్లినప్పుడు ఆ సందర్భానికి తగ్గట్టుగా డ్రెస్ వేసుకోవాలని సూచించింది. సందర్భానికి అనుగుణంగా పరిధికి లోబడి వస్త్రధారణ ఉండాలని చెప్పింది. ముంబైలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయంలో వస్త్రధారణకు సంబంధించి ఈ జనవరిలో డ్రెస్ కోడ్ ను అమల్లోకి తెచ్చారు. పొట్టి దుస్తులు, మన శరీరాకృతి కనిపింటే వస్త్రాలను నిషేధించారు. భారతీయ సంప్రదాయ వస్త్రాలను మాత్రమే ధరించి ఆలయానికి రావాలని ఆలయ ట్రస్ట్ తెలిపింది. దక్షిణాదిన ఇప్పటికే ఈ డ్రెస్ కోడ్ ను ఆలయాలు అమలు చేస్తున్నాయి.

# 'సర్దార్ 2' కార్తి నట విశ్వరూపం...



2022లో కార్తి హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా 'సర్దార్ 2' వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'ప్రోలాగ్' పేరిట ఓ వీడియోను విడుదల చేశారు. ప్రముఖ నటుడు ఎస్‌జే సూర్యను ప్రతినాయకుడిగా పరిచయం చేస్తూ ఈ వీడియోను పంచుకున్నారు. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. కార్తి సరసన హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు.

# హ్యాండ్ బ్యాగ్ ధర రూ. 3.20లక్షలు



అందానికి అందం ప్రతిభతో పూజా హెగ్డే దశాబ్దం పైగానే కెరీర్ బండిని సజావుగా సాగించింది. ఇటీవల కొన్ని అవకాశాలు చేజారుతున్నా కానీ, తిరిగి కంబ్యాక్ అవుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. పూజా నటించిన యాక్షన్ డ్రామా దేవా (షాహిద్) ఓటీటీలో స్ట్రీమింగుకి వచ్చింది. ఇంతలోనే ప్రచారంలో బిజీగా ఉన్న పూజా ఇదిగో ఇలా కొత్త లుక్కుతో నెటిజనులను కవ్వించింది. ఈసారి ఫ్లోరల్ బొటానిక్ ప్రింటెడ్ గౌనులో బుట్ట బొమ్మ ప్రత్యక్షమైంది. ఇది సమ్మర్ స్పెషల్ డ్రెస్. గింగ్‌హామ్ ప్రింట్ తో 1930ల నుండి జెంజ్ ఫ్యాషన్‌వాదుల్లో చర్చగా మారిన వింటేజ్ లుక్ ఇది, ఎ-లిస్టర్ పూజా హెగ్డే ఈ ఎంపిక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా పూజా అందమైన మినీ డ్రెస్‌ను స్టైల్ చేసిన విధానం ఆకట్టుకుంటోంది. ఇక ఈ డ్రెస్ లో పూజా టోన్డ్ బాడీ అందంగా ఎలివేట్ అవుతోంది. ఇక ఈ మినీ డ్రెస్‌లో పూజా భంగిమలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పూజా హెగ్డే తన తాజా పార్టీ లుక్ స్నాప్‌లను ఇన్‌స్టాలో అందంగా పోస్ట్ చేసింది. ఈ డ్రెస్‌లో అల్టిమేట్ ఐటీ-గర్ల్ వైబ్‌ను వైరల్ చేసింది. మినీ డ్రెస్ ని ఎలివేట్ చేస్తూ టాప్ యాంగిల్ షాట్‌లతో ఫోటోషూట్ ఆద్యంతం రక్తి కట్టించింది. పూజా పర్ఫెక్ట్ గింగమ్ మినీ డ్రెస్ తో రూ. 3,19,000 విలువైన ప్రాడా బ్యాగ్ ని ధరించి కనిపించింది. ఈ లుక్ కోసం పూజా హెగ్డే తెల్లటి సాక్స్ తో బ్లాక్ లోఫర్స్ ని ధరించింది. పూజా ప్రస్తుతం దళపతి విజయ్ సరసన జననాయగన్ చిత్రంలో నటిస్తోంది. రెట్రో, కాంచన 4 లాంటి చిత్రాల్లోను పూజా అవకాశాలు అందుకుంది. ఓ హిందీ చిత్రంలోను నటిస్తోంది.

# మాస్ సాంగ్ తో నందమూరి హీరో..!




ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా చుక్కల చీర అంటూ ఒక మాస్ సాంగ్ రిలీజ్ చేశారు. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. మాస్ సినిమాకు సాంగ్ తో ఇంకాస్త మాస్ అప్పీల్ వచ్చేలా చేశారు. ఈ సాంగ్ లో కళ్యాణ్ రామ్ లుక్, డ్యాన్స్ ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇచ్చేలా ఉన్నాయి. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఒక తల్లి కొడుకుల కథగా వస్తుంది.కళ్యాణ్ రామ్ తన ప్రతి సినిమాతో కొత్త అటెంప్ట్ చేస్తుంటాడు. ఫలితాలతో సంబంధం లేకుండా అతని ప్రయత్నాలు ఉంటాయి. అందులో భాగంగానే ఒక మంచి మాస్ యాక్షన్ కథ విత్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాగా అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో వస్తున్నాడు. సినిమా పట్ల కళ్యాణ్ రామ్ కు ఉన్న అంకితభావం ఏంటన్నది చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అర్జున్ సన్నాఫ్ విజయంతి సినిమా విషయంలో కూడా కళ్యాణ్ రామ్ చాలా కమిటెడ్ గా పనిచేస్తున్నారని తెలుస్తుంది.ఈ సినిమాను అశోక క్రియేషన్స్, ఎన్ టీ ఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో ముప్ప అశోక్ వర్ధన్, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా డిక్లేర్ చేయలేదు. కళ్యాణ్ రామ్ ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. సినిమా నుంచి ప్రమోషనల్ కంటెంట్ కూడా ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది కాబట్టి అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో కళ్యాణ్ రామ్ సూపర్ హిట్ అందుకుంటాడేమో చూడాలి. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా కూడా కళ్యాణ్ రామ్ ప్రతి సినిమాకు చాలా కష్టపడుతుంటాడు. ఈ సినిమాలో కూడా యాక్షన్ పార్ట్ కోసం రిస్కీ సీన్స్ చేశారని తెలుస్తుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆఫ్టర్ లాంగ్ టైం విజయశాంతి ఫైట్స్ కూడా ఫ్యాన్స్ కి సూపర్ కిక్ ఇస్తాయని అంటున్నారు.